# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

బుధవారం 13 డిసెంబర్ 2023 | KHAMMAM | పేజీలు : 8
WEDNESDAY, DECEMBER 13, 2023 | | PAGES


- ముక్కోటికి భక్తజనులు మెచ్చేలా పనులు
- రూ.1.20 కోట్ల వ్యయంతో భద్రాచలం, పర్ణశాలలో ఏర్పాట్లు
- 4,200 టికెట్లు విక్రయించేందుకు చర్యలు
- సామాన్య భక్తుల కోసం ఉచిత వసతి సౌకర్యాలు
- 'నమస్తే'తో భద్రాచలం దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి

నమస్తే ఇంటర్వ్యూ



# ఏకాదశికి ఏక్ దం ఏర్పాట్లు



'భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించనున్నాం. రూ.1.20 కోట్ల వ్యయంతో భక్తజనులు మెచ్చేలా భద్రాచలం, పర్ణశాలలో ఏర్పాట్లు చేస్తున్నాం. నవంబర్ 22వ తేదీ నుంచి భక్తుల కోసం ఆన్‌లైన్‌లో టికెట్లను అందుబాటులో ఉంచాం. భక్తుల రద్దీకి అనుగుణంగా 2 లక్షల లడ్డూలను తయారు చేస్తున్నాం. తెప్పోత్సవం రోజున మిరుమిట్లు గొలిపే విధంగా రూ.6 లక్షల విలువ చేసే పటాకులు కాల్చనున్నాం' అని భద్రాచలం దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి 'నమస్తే'కు మంగళవారం తెలిపారు. 17,468 చదరపు అడుగుల్లో వెదురు తడికలతో, చాందినీ వస్త్రాలతో సర్వాంగ సుందరంగా వివిధ రకాల అలంకరణలు చేపట్టామని, భారీగా తరలివచ్చే సామాన్య భక్తుల కోసం ఉచిత వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. బుధవారం నుంచి పగల్‌పత్తు ఉత్సవాలు ప్రారంభమవుతాయని, స్వామివారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిస్తారని ఆమె వివరించారు.

– భద్రాచలం, డిసెంబర్ 12

మధ్య పేజీలో..

# ఇల వైకుంఠపురం భద్రాద్రి

- నేటి నుంచి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు
- తొలిరోజు మత్స్యావతారంలో దర్శనమివ్వనున్న రామయ్య

మధ్య పేజీలో..

# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

- సెక్టార్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు
- గోదావరి తీరం వద్ద బారికేడ్లు పెట్టాలి
- సమీక్షలో కలెక్టర్ ప్రియాంక ఆల

మధ్య పేజీలో..




సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక ఆల

# కార్మికుల పక్షపాతి 'టీబీజీకేఎస్'

కేంద్రప్రభుత్వం తెచ్చిన ప్రైవేటీకరణను అప్పటి సీఎం కేసీఆర్ అడ్డుకున్నారు

21 ఇంక్లైన్ గనిని మూసివేసినా తిరిగి ప్రారంభింపజేసిన ఘనత టీబీజీకేఎస్‌దే

ఇల్లెందు జేకే ఓసీ గేట్ మీటింగ్‌లో టీబీజీకేఎస్ అధ్యక్షుడు టి.వెంకట్రావు

8



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు



# కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారు..

.. మధ్యపేజీలో

## స్వరాష్ట్రంలోనే సింగరేణికి పునర్వైభవం

- నష్టాలు, కష్టాలు తగ్గాయంటున్న కార్మికులు
- కారుణ్య నియామకాలు, ఇండ్లకు లోన్లు
- హామీలన్నీ నెరవేర్చిండ్రు..
- సంస్థను, కార్మిక కుటుంబాలను ఆదుకున్నది కేసీఆరే
- ఈ నెల 27న సింగరేణి ఎన్నికల నేపథ్యంలో కార్మికుల 'అసలు ముచ్చట' ఇదే..

**సమైక్య పాలనలో** సిరులతల్లి సింగరేణి నిర్లక్ష్యానికి గురైంది. పాలకుల ధోరణి కారణంగా సంస్థ నష్టాల్లోకి పోయింది. అప్పులు కట్టలేక అప్పటి కాంగ్రెస్ సర్కారు పూర్తిగా తెలంగాణ ఆస్తిగా ఉన్న సంస్థలో 49 శాతం వాటాను కేంద్రానికి అమ్మింది. ఇగ కార్మికుల భద్రతను పట్టించుకోకుండా చోద్యం చూసింది. నాటి పాలకుల తీరుతో సంస్థ నష్టాల్లోకి వెళ్లగా, స్వరాష్ట్రంలో పునర్వైభవం దిశగా సాగింది. కార్మికుల ఒక్కో హక్కును సాధిస్తూనే, సంస్థ గణనీయ లాభాల వైపు అడుగులు వేసింది. కారుణ్య నియామకాల పునరుద్ధరణ, ఇతర డిమాండ్లు నెరవేరడం కార్మికలోకంలో సంతోషం నింపింది. ఈనెల 27న గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో గత తొమ్మిదేళ్లలో సాధించిన హక్కులను గుర్తు చేసుకుంటున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, టీబీజీకేఎస్ యూనియన్ తమను, సంస్థను కడుపులో పెట్టుకొని కాపాడుకున్నరని స్పష్టం చేస్తున్నది.

- కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 12

# రైతుల ఖాతాల్లో యాసంగి 'రైతుబంధు'

- పాత విధానంలోనే ఎకరానికి రూ.5 వేల సాయం
- తొలిరోజు ఎకరాలోపు రైతుల ఖాతాల్లో జమ
- మొత్తం 3.4 లక్షల మందికి రూ.370 కోట్లు అవసరం

7